Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com 07 మంగళవారం, జనవరి 2025 సంపుటి :2 సంచిక: 105 హైదరాబాద్ పేజీలు: 8 రూ.3/-

## కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ

▶చర్లపల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం

▶ప్రధాని మోడీకి సిఎం రేవంత్ వినతి


2

## పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు

న్యూఢిల్లీ, జనవరి 6 (తెలంగాణ వీణ):

భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.

తెలంగాణలో

## రేవంత్ రాజ్యాంగం

లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం

హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):

ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు.



## ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి

నిర్మలా సీతారామన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి



2లో

## ఢిల్లీ సిఎం అతిషీ పై అనుచిత వ్యాఖ్యలు

మీడియా ముందు భోరున విలపించిన అతిషి

న్యూఢిల్లీ,జనవరి6(తెలంగాణ వీణ):


ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.



## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

హైదరాబాద్, జనవరి 6 (తెలంగాణ వీణ):

భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు



కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది.

## తప్పుడు ఎత్తిచూపితే జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఆదిలాబాద్,జనవరి 6 (తెలంగాణ వీణ):

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు.


2లో

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

## లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం !

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపన లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు. పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.

# రేవంత్ రాజ్యాంగం

మొదటి పేజీ తరువాయి

నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

**హైదరాబాద్, జనవరి 6 (తెలంగాణ వీణ):**

గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న దుష్ప్రచారమని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్‌ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్‌ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా-ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావించారు. అలాగే 'తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని' ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

మొదటి పేజీ తరువాయి

# ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

**న్యూఢిల్లీ,జనవరి6(తెలంగాణ వీణ):**

ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడీఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

మొదటి పేజీ తరువాయి

# తప్పుడు ఎత్తిచూపితే జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కాచెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరపున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

# కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమి

మొదటి పేజీ తరువాయి

**హైదరాబాద్,జనవరి6 (తెలంగాణ వీణ):**

కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియన్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవంత్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# కారులో ఇద్దరు సజీవదహనం

## ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు

## దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి

**హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు.

# హీరో విశాల్ ఆరోగ్యంపై పుకార్లు

## వైరల్ ఫీవర్‌తో


## ఇబ్బందిపడుతున్నారన్న వైద్యులు

**చెన్నై,జనవరి6(తెలంగాణ వీణ):**

హీరో విశాల్ ఆరోగ్యంపై ఆదివారం సాయంత్రం నుంచి పలు కథనాలు చక్కర్లు కొడుతోన్న విషయం తెలిసిందే. 'మదగజరాజ' ప్రెస్‌మీట్‌లో ఆయన వణుకుతూ కనిపించడం అభిమానులను ఆందోళనకు గురి చేసింది. ఆయనకు ఏమైంది? అని అందరూ మాట్లాడుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలియజేసేలా హెల్త్ రిపోర్ట్‌ను విశాల్ టీమ్ విడుదల చేసింది. ఆయన వైరల్ ఫీవర్‌తో ఇబ్బందిపడుతున్నారని.. వైద్యులు బెడ్ రెస్ట్ సూచించినట్లు రిపోర్ట్‌లో రాసి ఉంది. విశాల్ హీరోగా సుందర్.సి దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'మదగజరాజ'. అంజలి, వరలక్ష్మి శరత్‌కుమార్ కథానాయికలుగా నటించారు. దాదాపు 12 ఏళ్ల తర్వాత ఈసినిమా విడుదలవుతోంది. సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే ఆదివారం సాయంత్రం చెన్నైలో ఈవెంట్ నిర్వహించారు. ఇందులో విశాల్, ఖుష్బూ, సుందర్.సితోపాటు చిత్ర సంగీత దర్శకుడు విజయ్ ఆంటోనీ పాల్గొన్నారు. సినిమా విశేషాలు పంచుకున్నారు. సినిమా గురించి విశాల్ మాట్లాడుతున్న సమయంలో ఆయన చేతులు వణుకుతూ కనిపించాయి. ఆయన ఒకింత నీరసంగా ఉన్నారు. అక్కడే ఉన్న యాంకర్ మాట్లాడుతూ.. విశాల్ తీవ్ర జ్వరంతో బాధపడుతున్నారని చెప్పింది.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# విశ్వబ్రాహ్మణ నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన మేయర్ శాంతి కోటేష్ గౌడ్



**తెలంగాణవీణ , జవహర్ నగర్ :**

జిల్లా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని జై శ్రీరామ్ నగర్ కాలనీ లో విశ్వబ్రాహ్మణ నూతన క్యాలెండర్ ను ఆ సంఘ అధ్యక్షులు లక్కుంట్ల రుద్రాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బీసీ కుల సంఘాల జే ఏ సీ ఛైర్మెన్ కుందారం గణేష్ చారి, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్, డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కల్లెపల్లి సదానంద్, కార్పొరేటర్ లు కుతాడి సాయి, ప్రేమల శ్రీనివాస్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రుద్రాచారి మాట్లాడుతూ సంఘ నిర్వణ కోసం కాలనీలో 200 గజాల స్థలాన్ని కేటాయించాలని మేయర్, డిప్యూటీ మేయర్ ను కోరారు. బీసీ కుల సంఘాల జేఏసి ఛైర్మన్ కుందారం గణేష్ చారి మాట్లాడుతూ జవహర్ నగర్ లో సుమారు అయిదు వేల విశ్వబ్రాహ్మణ కుటుంబాలు నివ సిస్తున్నా యని, వారంతా రోజురోజుకు కుల వృత్తులను కోల్పోతూ పనులు లేక ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ స్థలాల్లో ఐదు ఎకరాల స్థలాన్ని విశ్వబ్రాహ్మణుల స్మాల్ ఇండస్ట్రీస్ కోసం కేటాయిస్తూ తీర్మానం చేయాలని మేయర్, డిప్యూటీ మేయర్ తో పాటు స్థానిక కార్పొరేటర్ ను కోరారు. ఆ స్థలంలో చిన్న చిన్న పరిశ్రమలు నెలకొల్పుకుని మా వృత్తులను కాపాడుకుంటామని తెలిపారు. నిరుపేదలైన విశ్వబ్రాహ్మణులు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చిన బడా వ్యాపారులతో పోటీ పడలేక, సొంత వ్యాపారం చేసుకోవడానికి ఆర్థిక సహకారం అందక, రోజు కూలీలుగా బతుకీడుస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి మను మయ సంఘం ప్రధాన కార్యదర్శి తాటికొండ శ్రీరాములుచారి, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ శంకరాచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు బాషపల్లి రమేష్ చారి, కాప్రా మండల అధ్యక్షులు మారోజు రమేష్ బాబు చారి, జవహర్ నగర్ విశ్వబ్రాహ్మణ కమిటీ అధ్యక్షులు మారోజు సోమాచారి, ప్రధాన కార్యదర్శి కేకే చారి, జై శ్రీరామ్ నగర్ కాలనీ అధ్యక్షులు ఒంటెద్దు వెంకటేష్, విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షులు ఆకునూరి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శి కందారపు సర్వేశం చారి, కోశాధికారి కటకం లక్ష్మణ్ చారి, ఉపాధ్యక్షులు నామోజు యాకయ్యచారి, సలహాదారులు పడకంటి శంకరాచారి తోపాటు వివిధ సంఘాల నాయకులు కార్యవర్గ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ పార్లమెంటరీ స్థాయి సమావేశం నేడు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

డిచ్ పల్లి కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ.నిజామాబాద్ పార్లమెంటరీ స్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్, , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. దీంతో పాటు పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కామారెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఉదయం 10 గంటలకు బాన్సువాడలో నూతన ఎక్సైజ్ స్టేషన్ ను ప్రారంభిస్తారు. 10.30 గంటలకు బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో రూ. 52 కోట్లతో చేపట్టనున్న ఇంటింటికి రక్షిత మంచినీటి సరఫరా పథకానికి శంకుస్థాపన చేస్తారు.మధ్యాహ్నం 12.30 గంటలకు కామారెడ్డి మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు.మధ్యాహ్నం 3 గంటలకు డిచ్ పల్లి కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగే నిజామాబాద్ పార్లమెంటరీ స్థాయి సమావేశంలో పాల్గొంటారు.

# కీసర గుట్ట చైర్మన్ గా తటాకం నారాయణశర్మ



**తెలంగాణవీణ, కీసర**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవాని సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ గా తటాకం నారాయణశర్మ సోమవారం ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమంలో మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, శరత్ చంద్రారెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , ఆలయ ఈఓ సుధాకర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఓయూ జేఏసీ ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో...
## ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. సి. కాశీం చేతులమీదుగా
# ఓయూ జేఏసీ క్యాలెండర్ ఆవిష్కరణ





**తెలంగాణ వీణ/ఓయూ:**

ఈ కొత్త సంవత్సరంలో విద్యార్థులు తమ లాక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలన్న ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతిఓయూ జేఏసీ టిఎస్ జేఏసీ ఛైర్మన్ కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాసిం సార్ ముఖ్య అతిథిగా హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి తిరుపతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఓయూ జేఏసీ టీఎస్ జేఏసీ క్యాలెండర్ ను ఆర్ట్స్ కళాశాల వద్ద ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నూతన సంవత్సరం లో ఓయూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకొని ఉన్నత స్థానాన్నీ చేరుకొని తమ తల్లిదండ్రుల ఆశలను నిలబెట్టాలని ఆశిస్తున్నాం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తుంది అని అన్నారు. ఉద్యోగాల కోసం అందరూ ప్రిపేర్ అయ్యి ఉద్యోగాలు సాధించి జీవితంలో స్థిరపడాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓయూ ఉద్యోగ సంఘం నాయకులు శంకరయ్య, నరేష్, శివశంకర్, చంద్రశేఖర్, ముక్క రమేష్, చరణ్, ఉమేష్, నవీన్, రాజేందర్, మహేష్, ప్రశాంత్, రాము, అజిత్, అరుణ్, లక్ష్మి, శ్రీలత, శ్రీవల్లి, దీక్షిత, ప్రశాంత్, శ్రీనివాస్, రవి సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా ప్రజావాణిలో 114 ఫిర్యాదులు...

**తెలంగాణవీణ, మేడ్చల్ జిల్లా ప్రతినిధి**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో 114 ఫిర్యాదులు అందినట్లు జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను డిఆర్ఓ హరిప్రియ తో కలిసి మేడ్చెల్ అదనపు కలెక్టర్ స్వీకరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు . ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలనీ, ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.






# పాలమూరు -రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి ఎస్ . జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే ..

## తెలంగాణా శాసన మండలి చైర్మెన్ గుత్త సుఖేందర్ రెడ్డి.

**తెలంగాణ వీణా హైదరాబాద్**

రైతులను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో, ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను జనవరి 26 నుండి ఎలాంటి షరతులు లేకుండా సేద్యం చేసే భూమికంతటికి ఇవ్వడం అభినందనీయమని,

ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ప్రజాయోగ్యంగా ఉందని. ప్రతిపక్ష పార్టీలు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు.పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు దివంగత నేత , కేంద్ర మాజీమంత్రి ఎస్. జైపాల్ రెడ్డి గారి పేరు పెట్టడం అభినందనీయమన్నారు. సోమవారం శాసన మండలిలోని తన ఛాంబర్ లో మీడియాతో చిట్ చాట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో కీలక భూమిక పోషించిన జైపాల్ రెడ్డి కృషిని ఎప్పటికి మరవలేమని ఆయన చెప్పారు. ప్రచారం తక్కువ పని ఎక్కువగా చేసే తత్వం జైపాల్ రెడ్డి గారిదన్నారు. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్ని ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా స్వాగతించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బంధుప్రీతితో ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెడుతున్నారని దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. హైదరాబాద్ తో కూడిన తెలంగాణ రాష్ట్రం సాధించడం కొరకు కేంద్ర మంత్రి హోదాలో ఆయన ఎనలేని కృషి చేశారని, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకి జైపాల్ రెడ్డి పేరు పెట్టడాన్నీ తెలంగాణ ప్రజలు హర్షిస్తున్నారని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.పాలమూరు - రంగారెడ్డి ఎత్తి పోతల పథకానికి ఎస్ . జైపాల్ రెడ్డి గారి పేరు పెట్టడం అంటే తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని పెంపొందించడమే అని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఆర్థిక సమస్యలను ,సవాళ్లను ఎదుర్కొంటుందని , అయినప్పటికీ రైతులను ఆదుకోవాలనే దృఢ సంకల్పంతో, ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసాను జనవరి 26 నుండి ఎలాంటి షరతులు లేకుండా సేద్యం చేసే భూమికంతటికి ఇవ్వడం అభినందనియమన్నారు . రైతు భరోసాను రూ పది వేల నుండి రూ" 12 వేలు పెంచడం గొప్ప నిర్ణయమని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , క్యాబినెట్ మంత్రులకు శాసన మండలి ఛైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నిర్ణయం పట్ల తెలంగాణ రైతులందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని వివరించారు. భూమిలేని రైతు కూలీలకు ఏటా 12వెలు రూపాయల సాయం అందించేందుకు తీసుకున్న నిర్ణయాన్ని ఆయన స్వాగతించారు. సన్నాలకు 5 వందల రూపాయల బోనస్ ఇవ్వడం శుభపరిణామం అని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వ పనితీరు ప్రజాయోగ్యంగా ఉందని , ప్రతిపక్ష పార్టీలు బాధ్యతాయుతంగా నడుచుకోవాలని ఆయన అన్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టులు ఎస్.ఎల్.బి.సీ. డిండి , ఉదయసముద్రం ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యేలు నిరంతరం ప్రజల్లో ఉంటూ , ప్రజల అభీష్టానికి అనుగుణంగా నడుచుకొవాలని ఆయన సూచించారు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల సపోర్ట్ ఎల్లవేళలా ఉంటుందని ఆయన తెలిపారు. విమర్శలు చేయడం , దుష్ప్రచారం చేయడమే పనిగా ప్రతిపక్ష పార్టీలు పెట్టుకోవద్దని , ప్రభుత్వానికి సరియైన సూచనలు ,సలహాలు ఇస్తూ ప్రజలకోసం పని చేయాలని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వివరించారు.

# ఎంజిబిఎస్ నుంచి చంద్రాయణగుట్టకు మెట్రో

## పాతబస్తీ నిర్వాసితులకు పరిహారం అందచేత

## ఎండి ఎన్వీఎస్ రెడ్డితో కలసి అందించిన ఓవైసీ

**హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):**

హైదరాబాద్ పాతబస్తీ మెట్రో రైలు భూ నిర్వాసితులకు హైదరాబాద్ కలెక్టరేట్‌లో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ చెక్కుల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మెట్రో రైలు ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి మాట్లాడుతూ.. రూ.741 కోట్ల వ్యయంతో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మేర మెట్రో లైను నిర్మిస్తున్నట్లు చెప్పారు. నాలుగేళ్లలో మెట్రో నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. మెట్రో నిర్మాణంలో జర్మన్ సాంకేతికత వినియోగిస్తామని చెప్పారు. భూ నిర్వాసితులకు గజానికి రూ. 81వేల పరిహారం చెల్లిస్తున్నట్లు తెలిపారు. తొలుత సోమవారం 40 మందికి చెక్కుల పంపిణీ చేపట్టినట్లు పేర్కొన్నారు. ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు మొదటి దశలోనే పూర్తి చేయాల్సి ఉండగా.. ఆస్తుల సేకరణ, అలైన్‌మెంట్ వివాదాలతో పదేళ్లుగా నిలిచిపోయింది. దీంతో రెండో దశలో చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అవసరమైన రైట్ ఆఫ్ వే కోసం ముందుగా రహదారులు విస్తరించాలి. సర్వే చేపట్టగా 1100 ఆస్తులను సేకరించాల్సి ఉంటుందని అధికారులు తేల్చారు. ఇందుకు సంబంధించి భూసేకరణ నోటిఫికేషన్లు విడతల వారీగా జారీ చేశారు. చదరపు గజానికి రూ.81 వేలుగా పరిహారం ఇవ్వడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ నిర్ణయించారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు

## మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):**

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇష్టా రాజ్యంగా చట్టబద్ధ సంస్థలను వాడుకుంటున్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ప్రభుత్వ పరంగా తీసుకున్న నిర్ణయానికి కేటీఆర్‌పై కేసు పెట్టారని ఆరోపించారు. హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. చట్టాన్ని పోలీసులు గౌరవించడం లేదన్నారు. విచారణ సంస్థలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతిపక్షాల గొంతునొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం క్షుద్ర రాజకీయ క్రీడ ఆడుతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరోక్షంగా ఇచ్చే నజరానాలు, హోదాలు, తాయిలాలకు, ప్రలోభాలకు అధికారులు గురి కావొద్దన్నారు. చట్టబద్ధంగా పోలీసులు వ్యవహరించాలని హితవు పలికారు. ఆయన వెంట బీఆర్ఎస్ నేతలు తదితరులు ఉన్నారు.ం

# ఈ నెల 9న విచారణకు హాజరుకావాలి

## కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు

**హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):**

ఫార్ములా ఈ-రేస్ వ్యవహారంలో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ నెల 9న విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. గచ్చిబౌలి ఓరియన్ విల్లాకు వెళ్లిన ఏసీబీ అధికారులు.. ఈ మేరకు కేటీఆర్‌కు నోటీసులు ఇచ్చారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాలంటూ ఏసీబీ అధికారులు ఇప్పటికే ఒకసారి కేటీఆర్‌కు నోటీసులిచ్చారు. విచారణ నిమిత్తం ఇవాళ ఉదయం కేటీఆర్.. ఏసీబీ ప్రధాన కార్యాలయానికి వచ్చారు. అక్కడ తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తనతో పాటు న్యాయవాది వస్తే నష్టమేంటని ప్రశ్నించారు. దీంతో రోడ్డుపైనే తన స్పందనను రాతపూర్వకంగా ఏసీబీ అధికారులకు అందజేశారు. హైకోర్టు తీర్పు తర్వాత చట్టప్రకారం ముందుకెళ్లాలని అందులో పేర్కొన్నారు. విచారణకు హాజరుకాకుండానే అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలోనే కేటీఆర్‌కు ఏసీబీ అధికారులు మరోసారి నోటీసులిచ్చారు. ఈ సారి న్యాయవాది సమక్షంలో ప్రశ్నిస్తారా? లేదా అనేది చర్చనీయాంశంగా మారింది.

# బెంగళూరులో హెచ్‌ఎంపీవీ వైరస్

## ప్రత్యేక సమావేశమైన కర్ణాటక ప్రభుత్వం

**బెంగళూరు, జనవరి 6 (తెలంగాణ వీణ):**

కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.

G9 TV
తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రచురింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

**చెన్నై, జనవరి 6 (తెలంగాణ వీణ):**

తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను



అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు. అలాగే బీఆర్ అంబేద్కర్, పెరియార్, సీఎన్ అన్నాదురై పేర్లతో పాటు 'ద్రావిడియన్ మోడల్' అనే పదం, శాంతిభద్రతలకు సంబంధించిన ప్రసంగంలోని భాగాలను చదవడానికి ఆయన నిరాకరించి సభ నుంచి వెళ్లిపోయారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

## తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం- మరో ఆరుగురి పరిస్థితి విషమం

# బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

**రాయపూర్,జనవరి6(తెలంగాణ వీణ):**

ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్థరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్



ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్–బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఉ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ – దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాద్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# మార్కెట్లపై చైనా వైరస్ ప్రకంపనలు

## భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్

**ముంబై,జనవరి6(తెలంగాణ వీణ):**

కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్‌ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్‌ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఎ÷–లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్‌ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 77,781.62 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1258.12 పాయింట్ల నష్టంతో 77,964.99 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.82గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం ఎ÷–లాట్‌గా సూచీలు ప్రారంభం కాగా.. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.

# కాకినాడ పోర్టు సెజ్‌కేసు

## ఇడి ముందు హాజరైన విజయసాయి

## కెవి రావు ఎవరో తెలియదని వెల్లడి

**హైదరాబాద్,జనవరి6(తెలంగాణ వీణ):**

కాకినాడ పోర్టు సెజ్‌కు సంబంధించిన కేసులో వైకాపా ఎంపీ విజయసాయి రెడ్డి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ విచారణ ముగిసింది. విచారణ అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆరు గంటలపాటు అధికారులు ప్రశ్నించినట్లు చెప్పారు. మొత్తం 25 ప్రశ్నలు అడిగారన్నారు.'కేవీ రావు చేసిన ఆరోపణలపై నన్ను ప్రశ్నించారు. కేవీ రావు ఎవరో నాకు తెలియదు. వైకాపా హయాంలో కాకినాడ సీ పోర్ట్స్ లిమిటెడ్ (కేఎస్‌పీఎల్), కాకినాడ సెజ్ (కేసెజ్)ల్లోని రూ.3,600 కోట్ల విలువైన షేర్లను కర్నాటి వెంకటేశ్వరరావు (కేవీ రావు) నుంచి బలవంతంగా లాగేసుకున్న కేసులో ఏపీ సీఐడీ కేసు నమోదు చేసింది. దీని ఆధారంగా ఈడీ మరో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలో ఎంపీ విజయసాయిరెడ్డికి గతంలోనే నోటీసులు ఇచ్చి విచారణకు రావాలని సూచించింది. పార్లమెంట్ సమావేశాల కారణంగా ఆయన హాజరుకాలేదు. దీంతో మళ్లీ నోటీసులు ఇవ్వడంతో విజయసాయిరెడ్డి విచారణకు హాజరయ్యారు. ఆయన నా పేరు ఎందుకు చెప్పారో తెలీదు. ఆయన్ని నేనెక్కడా కలవలేదు. పలు విషయాలపై నన్ను అనేకమంది కలుస్తుంటారు. కాకినాడ సీ పోర్టుపై కేవీ రావుకు నేనెప్పుడూ ఫోన్ చేయలేదు. ఆయన్ని తిరుమల స్వామి వద్దకు రావాలని కోరుతున్నా. ఆయన ఫిర్యాదులు నిజమైతే వెంకటేశ్వరస్వామి ఎదుట చెప్పాలి. స్వామి సమక్షంలోనే నిజానిజాలు మాట్లాడుకుంటాం. మే నెలలోని కాల్ డేటా రికార్డ్స్‌ని తెప్పించండి. నేను కేవీ రావుకు ఫోన్ చేసినట్లు తేలితే చేసిన తప్పును అంగీకరిస్తాను. ఒకవేళ ఆయన చెప్పింది నిజమే అయితే.. ఇద్దర్నీ ఎదురెదురుగా కూర్చోబెట్టి విచారించండి. నేను ఎంపీని. నాకు ప్రభుత్వంలో జరిగేవి తెలీదు. ఈడీ అధికారులు అడిగినప్పుడు కూడా అదే చెప్పాను. శరత్ చంద్రరెడ్డితో నాకు బంధుత్వమే తప్ప వ్యాపార సంబంధాలు లేవు.







# ఛాంపియన్స్ ట్రోఫీలో బుమ్రా ఆడుతాడా? లేదా?

ఆస్ట్రేలియా పర్యటనలో ఎదురైన ఘోర పరాజయంతో తీవ్ర నిరాశలో ఉన్న టీమిండియా అభిమానులను మరో విషయం కలవరపెడుతోంది. ఆసీస్ పర్యటనలో వెన్ను గాయానికి గురైన టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా.. అప్‌కమింగ్ ఐసీసీ టోర్నీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఆడుతాడా? లేదా? అనే విషయం ఆందోళనకు గురి చేస్తోంది. ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్ట్‌లో జస్ప్రీత్ బుమ్రాకు వెన్ను నొప్పి తిరగబెట్టిన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో అత్యధిక ఓవర్లు బౌలింగ్ చేయడంతో అతని బ్యాక్‌పై అధిక లోడ్ పడింది. ఆఖరి టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లోనే అసౌకర్యానికి గురైన బుమ్రా.. వెంటనే ఫిజియోలకు సమాచారమిచ్చాడు. దాంతో అప్రమత్తమైన బీసీసీఐ మెడికల్ టీమ్ అతన్ని హుటాహుటిన ఆసుపత్రికి తీసుకెళ్లి స్కానింగ్ తీయించారు. బుమ్రా తిరిగి వచ్చి బ్యాటింగ్ చేసినా.. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ చేయలేదు. బుమ్రా గైర్హాజరీలో స్వేచ్ఛగా ఆడిన ఆసీస్ ఆఖరి టెస్ట్‌ను 6 వికెట్ల తేడాతో గెలిచి 3-1తో సిరీస్ కైవసం చేసుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. ఈ సిరీస్‌లో టీమిండియా ఓడినా.. బుమ్రా 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు పడగొట్టి మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. దాంతో అతనిపై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. అయితే బుమ్రా వెన్ను గాయంతో బాధపడుతున్నాని, అతన్ని బీసీసీఐ మెడికల్ టీమ్ పర్యవేక్షిస్తుందని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చెప్పాడు. ఆ తర్వాత అతని గాయానికి సంబంధించిన అప్‌డేట్ ఎవరూ ఇవ్వలేదు. బీసీసీఐ కూడా ఇప్పటి వరకు బుమ్రా ఫిట్‌నెస్‌పై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. స్కానింగ్ రిపోర్ట్‌ల్లో ఏం వచ్చింది? బుమ్రా గాయం తీవ్రత ఎక్కువగా ఉందా? మాములు గాయామా? అనే సందేహాలు అభిమానులను వెంటాడుతున్నాయి. ఒకవేళ బుమ్రాకు గ్రేడ్ 1 గాయి అయితే అతనికి 3 వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇదే జరిగితే ఇంగ్లండ్‌తో పరిమిత ఓవర్ల సిరీస్‌లకు బుమ్రా దూరంగా ఉంటాడు. నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడుతాడు. కానీ గ్రేడ్ 2 గాయం అయితే మాత్రం బుమ్రా కోలుకోవడానికి 6 వారాల నుంచి 3 నెలల సమయం పడుతోంది. అదే జరిగితే ఛాంపియన్స్ ట్రోఫీ మొత్తానికి బుమ్రా దూరం కావాల్సి ఉంటుంది. అదే జరిగితే టీమిండియాకు ఎదురుదెబ్బే. బుమ్రా లేకుండా ఛాంపియన్స్ ట్రోఫీలో టీమిండియా రాణించడం చాలా కష్టం. గతంలోనూ బుమ్రా వెన్ను గాయంతో సుదీర్ఘ కాలం పాటు భారత జట్టుకు దూరంగా ఉన్నాడు. ఈ క్రమంలోనే బుమ్రాకు ఏం కాకుడదని ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.



## బుమ్రాపై ఉస్మాన్ ఖవాజా ప్రశంసల జల్లు

టీమిండియా స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా ప్రశంసల జల్లు కురిపించాడు. తాను ఇప్పటి వరకు ఎదుర్కొన్న బౌలర్లలో బుమ్రానే అత్యంతమైన కఠినమైన పేసర్ అని కొనియాడాడు. అతన్ని తలుచుకుంటేనే భయంగా ఉందని చెప్పాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గావస్కర్ ట్రోఫీలో బుమ్రా 9 ఇన్నింగ్స్‌లో 32 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచిన విషయం తెలిసిందే. అయితే సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో వెన్ను గాయంతో బుమ్రా మధ్యలోనే వైదొలిగాడు. రెండో ఇన్నింగ్స్‌లో బౌలింగ్ కూడా చేయలేదు. దాంతో భారత్ నిర్దేశించిన 162 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 4 వికెట్లు కోల్పోయి సునాయసంగా చేధించింది. బుమ్రా లేకపోవడంతో ఆసీస్ బ్యాటర్లు ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. ఈ సిరీస్‌లో బుమ్రా బౌలింగ్‌లో తీవ్రంగా ఇబ్బందిని ఉస్మాన్ ఖవాజా అతని గైర్హాజరీలతో 41 పరుగులు చేశాడు. బుమ్రా బౌలింగ్ చేయకపోవడం వల్లే తాము విజయం సాధించగలిగామని తాజాగా ఉస్మాన్ ఖవాజా వెల్లడించాడు. అతను బౌలింగ్ చేసి ఉండుంటే తమకు పీడకల మిగిల్చేవాడని పేర్కొన్నాడు. 'నేను ఈ సిరీస్‌లో ఒక్కసారి మినహా బుమ్రా బౌలింగ్‌లోనే ఔటయ్యాను. తరుచూ అతని బౌలింగ్‌లోనే ఔటవ్వడం సిగ్గుగా అనిపించింది. కీలకమైన ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయలేదు. అందుకు ఆ దేవుడికి ధన్యవాదాలు చెప్పుకున్నాం. ఒకవేల బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే మాకు పీడకలను మిగిల్చేవాడు. సిడ్నీ పిచ్ మీద బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం అత్యంత ప్రమాదకరం. అతను మైదానంలో లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాం. నేను ఇప్పటి వరకు ఎదుర్కొన్న బౌలర్లలో అతనే అత్యంత కఠినమైన పేసర్'అని ఉస్మాన్ ఖవాజా చెప్పుకొచ్చాడు. బుమ్రా బౌలింగ్ చేయకపోవడం వల్లే తాము విజయం సాధించగలిగామని తాజాగా ఉస్మాన్ ఖవాజా వెల్లడించాడు. అతను బౌలింగ్ చేసి ఉండుంటే తమకు పీడకల మిగిల్చేవాడని పేర్కొన్నాడు. 'నేను ఈ సిరీస్‌లో ఒక్కసారి మినహా బుమ్రా బౌలింగ్‌లోనే ఔటయ్యాను. తరుచూ అతని బౌలింగ్‌లోనే ఔటవ్వడం సిగ్గుగా అనిపించింది. కీలకమైన ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయలేదు. అందుకు ఆ దేవుడికి ధన్యవాదాలు చెప్పుకున్నాం. ఒకవేల బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే మాకు పీడకలను మిగిల్చేవాడు. సిడ్నీ పిచ్ మీద బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం అత్యంత ప్రమాదకరం. అతను మైదానంలో లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నాం. నేను ఇప్పటి వరకు ఎదుర్కొన్న బౌలర్లలో అతనే అత్యంత కఠినమైన పేసర్'అని ఉస్మాన్ ఖవాజా చెప్పుకొచ్చాడు.

## బ్యాటింగ్ వైఫల్యమే టీమిండియా ఓటమికి కారణం


### మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ




ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా ఓటమికి బ్యాటింగ్ వైఫల్యమే కారణమని మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ అన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో పరుగులు చేయడం చాలా ముఖ్యమని, 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవన్నాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3-1తో గెలుచుకున్న విషయం తెలిసిందే. సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో ఆసీస్ 6 వికెట్ల తేడాతో టీమిండియాను ఓడించింది. ఈ విజయంతో సిరీస్‌తో పాటు డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్త్‌ను దక్కించుకుంది. ఈ పరాజయం నేపథ్యంలో టీమిండియా ఆటగాళ్లపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే భారత ఘోర పరాజయంపై స్పందించిన గంగూలీ.. ఈ ఓటమికి ఏ ఒక్కరినో నిందించలేమన్నాడు. 'బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా సరిగ్గా బ్యాటింగ్ చేయలేదు. టెస్ట్ క్రికెట్‌లో విజయాలు సాధించాలంటే బ్యాటింగ్ బాగా చేయాలి. ఎక్కువ పరుగులు నమోదు చేయాలి. 170, 180 పరుగులు చేస్తే విజయాలు దక్కవు. టీమిండియా 350-400 పరుగులు చేయాలి. ఈ పరాజయానికి ఏ ఒక్కరినో నిందించలేం. బ్యాటర్లంతా సమష్టిగా విఫలమయ్యారు. అందరూ రన్స్ చేయాల్సిందే. విరాట్ కోహ్లీ గొప్ప ఆటగాడు. త్వరలోనే తన బలహీతను అధిగమించి ఫామ్ అందుకుంటాడు. చివరి టెస్ట్‌కు దూరంగా ఉండటం రోహిత్ శర్మ వ్యక్తిగత నిర్ణయం. ఇలాంటి పరిస్థితుల్లో ఏం చేయాలో రోహిత్ శర్మకు బాగా తెలుసు.'అని గంగూలీ పేర్కొన్నాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో ఓ సెంచరీ సాయంతో 190 పరుగులు చేయగా.. రోహిత్ ఐదు ఇన్నింగ్స్‌ల్లో 31 పరుగులు చేశాడు. ఈ క్రమంలోనే టీమిండియాలో స్టార్ సంస్కృతికి తెరదించాలని మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు.

## భారత్‌కు మ్యాచ్‌ల్లో పలు అవకాశాలు వచ్చాయి వచ్చిన సద్వినియోగం చేసుకోలేక చేతులెత్తేసింది

### మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్



బోర్డర్- గావస్కర్ ట్రోఫీని ఆస్ట్రేలియా 3- 1 తేడాతో దక్కించుకుంది. దీంతో ఆసీస్ 10ఏళ్ల తర్వాత తొలిసారి ఈ ట్రోఫీని ముద్దాడింది. ఈ సిరీస్?లో భారత్?కు ఆయా మ్యాచ్?ల్లో పలు అవకాశాలు వచ్చినా, సద్వినియోగం చేసుకోలేక చేతులెత్తేసింది. అయితే టీమ్ఇండియా పేలవ ప్రదర్శనపై మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ కాస్త వ్యంగ్యంగా స్పందించాడు. సిడ్నీ టెస్టు అనంతరం మ్యాచ్ ప్రజెంటేటర్?తో మాట్లాడిన గావస్కర్ టీమ్ఇండియా ఆటగాళ్లపై పరోక్షంగా ఆగ్రహం వ్యక్తం చేశాడు. మ్యాచ్ ముగిసిన తర్వాత మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్?తో సిరీస్ అఫీషియల్ బ్రాడ్?కాస్టర్ స్టార్ స్పోర్ట్స్? చిట్?చాట్?లో సన్నీ మాట్లాడాడు. 'ఈ క్రమంలో భారత్ ప్రదర్శన మెరుగుపడాలంటే ఏం చేయాలి?' అని ప్రజెంటేటర్ సన్నీని అడిగాడు. దీనికి సన్నీ 'అది చెప్పడానికి మనం ఎవరం? మనకు క్రికెట్ గురించి తెలియదు. మనం కేవలం టీవీల్లో మాట్లాడి డబ్బులు సంపాదిస్తాం కదా. మా మాట వినకండి. ఒక చెవితో విని, మరో చెవి నుంచి వదిలేయండి' అని పేర్కొన్నాడు. దీంతో ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. భారత జట్టు నిర్మాణంలో సీనియర్ల పాత్ర ఉంటే బాగుంటుందని నెటిజన్లు తమ అభిప్రాయాలను కామెంట్స్?లో చెబుతున్నారు. సిరీస్ నెగ్గిన ఆసీస్ కెప్టెన్?కు గావస్కర్‌ను పిలవకుండానే బోర్డర్ చేతుల మీదుగా ప్రదానం చేయించడం పట్ల విమర్శలు ఎదురవుతున్నాయి. కెప్టెన్ కమిన్స్?కు? ట్రోఫీ ఇస్తున్న సమయంలో గావస్కర్ అక్కడే మైదానంలో కామెంటరీ చేస్తుండడం గమనార్హం. దీనిపై గావస్కర్ కూడా అసంతృప్తి వ్యక్తం చేశాడు.'నేను ఇక్కడే ఉన్నా. ఆసీస్? సిరీస్ నెగ్గింది. అదేమీ నాకు ఇబ్బందికరం కాదు. వాళ్లు బాగా ఆడి, విజయం సాధించారు. కానీ, ట్రోఫీని బోర్డర్‌తో కలిసి నేను కూడా అందిస్తే బాగుండేది. అయితే నేను కేవలం భారతీయుడిననే నన్ను పిలవలేదేమో. ఈ మ్యాచ్?కు ముందే నిర్వాహకులు నాకు ఓ విషయం చెప్పారు. ఈ టెస్టు డ్రా గా ముగిసినా, భారత్ ఓడినా నేను అవసరం లేదన్నారు. నాకేం బాధ లేదు. కానీ, ఇది బోర్డర్ - గావస్కర్ ట్రోఫీ కదా మేమిద్దరం కలిసి ఇస్తే బాగుంటుందని అనిపించింది' అని సన్నీ తెలిపాడు.




07 మంగళవారం, జనవరి 2025

# మణిరత్నం సినిమాకు బాలకృష్ణ కూతురు నో

టాలీవుడ్ సీనియర్ నటుడు నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. ఈ సినిమాకు బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ఈ చిత్రం జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా బాలకృష్ణ హోస్ట్ చేస్తున్న 'అన్‌స్టాపబుల్' షోకి డాకు మహారాజ్ టీం నుంచి దర్శకుడు బాబీ నిర్మాత వంశీ, మ్యూజిక్ డైరెక్టర్ థమన్ వచ్చి సందడి చేశారు. అయితే ఈ షోలో థమన్ అడిగిన పలు ప్రశ్నలకు బాలయ్య సమాధానమిచ్చారు. 'మీ ఇద్దరి అమ్మాయిల్లో ఎవరిని గారాబంగా పెంచారు?' అని థమన్ బాలయ్యని అడుగగా.. బాలయ్యా సమాధానమిస్తూ.. నా ఇద్దరు కూతుళ్లు బ్రాహ్మణి, తేజస్వినిలను తాను గారాబంగా పెంచానని అయితే తాను బ్రాహ్మణికి ఎక్కువగా భయపడతానని తెలిపారు. అయితే బ్రాహ్మణికి మణిరత్నం నుంచి ఒక సినిమా ఆఫర్ కూడా వచ్చిందని ఆయన తెలిపాడు. అయితే మణిరత్నం ఇచ్చిన ఆఫర్‌ని బ్రాహ్మణి రిజెక్ట్ చేసిందని చెప్పుకోచ్చారు. తనకు సినిమాలంటే అసలు ఆసక్తి లేదని అందుకే నో చెప్పిందని తెలిపాడు. అయితే నా చిన్న కూతురు తేజస్విని అయిన హీరోయిన్‌గా రాణిస్తుందని అనుకున్నాను కానీ ఆమె కేవలం అద్దంలో చూసుకుంటూ నటించేదని చెప్పుకోచ్చాడు బాలయ్య. ఇక నా తర్వాత సినిమాలలో మెగాస్టార్ చిరంజీవి అంటే బ్రాహ్మణికి చాలా ఇష్టమని బాలయ్య చెప్పుకోచ్చాడు.







# పార్వతీదేవిగా కాజల్

మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. విష్ణు సరసన ప్రీతి ముకుందన్ కథానాయికగా నటిస్తుంది. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే మూవీ నుంచి మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు మోహన్ లాల్, శరత్ కుమార్ తదితర ప్రముఖుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా స్టార్ బ్యూటీ కాజల్ అగర్వాల్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేసింది. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ శివుడి భార్య పార్వతి దేవిగా కనిపించబోతుంది. "ముల్లోకాలు ఏలే తల్లి ! భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి ! శ్రీ కాళ హస్తిలో వెలసిన శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక !" అంటూ ఫస్ట్ లుక్‌ను పంచుకున్నారు మేకర్స్. ఈ సినిమాలో పరమశివుడి పాత్రలో అక్షయ్ కుమార్ నటిస్తుండగా.. పార్వతి పాత్రలో కాజల్ నటిస్తున్నట్లు వెల్లడించింది.

# గేమ్ ఛేంజర్ బాధితులకు రూ. 10 లక్షలు

రామ్ చరణ్ కథానాయకుడిగా వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. శంకర్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. దిల్ రాజు ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. అయితే ఈ సినిమా విడుదల దగ్గరపడుతుండటంతో గత శనివారం రాజమండ్రిలో ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా పవన్ కళ్యాణ్ హాజరై చిత్రబృందానికి సినిమా విజయవంతం కావాలని కోరుకున్నాడు. అయితే ప్రీ రిలీజ్ వేడుక అనంతరం విషాదం జరిగిన విషయం తెలిసిందే. ఈ వేడుక అనంతరం తిరుగు ప్రయాణంలో ప్రమాదవశాత్తు ఇద్దరు రామ్ చరణ్ అభిమానులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. కాకినాడ జిల్లా గైగోలుపాడుకు చెందిన ఆరవ మణికంఠ (23), తోకాడ చరణ్(22) అనే ఇద్దరు యువకులు గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక అనంతరం బైక్ పై వెళుతుండగా ఆక్సిడెంట్ అవ్వడంతో అక్కడిక్కడే ప్రాణాలు విడిచారు. దీంతో వారి కుటుంబాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. అయితే ఈ విషయం తెలుసుకున్న నిర్మాత దిల్ రాజు వెంటనే స్పందించడంతో పాటు బాధిత కుటుంబాలకు చెరో ఐదు లక్షల చోప్పున ఆర్థిక సాయం ప్రకటించారు. గేమ్ ఛేంజర్ ప్రీ రిలీజ్ వేడుక గ్రాండ్‌గా జరిగింది. అయితే ఈ విషయంలో సంతోషంగా ఉన్న సమయంలో ఇద్దరు రామ్ చరణ్ అభిమానులు రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు తెలిసింది. తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదంలో రామ్ చరణ్ అభిమానులు చనిపోవటం ఎంతో బాధాకరం. వారి కుటుంబాలకు నేను అండగా ఉంటాను. నా వంతుగా వారి కుటుంబాలకు చెరో రూ.5లక్షల ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాను. ఇలాంటి ఘటన జరిగినప్పుడు కుటుంబాల్లో ఎంత బాధ ఉంటుందో అర్థం చేసుకోగలను. వారికి నా ప్రగాఢ సానుభూతి అంటూ దిల్ రాజు చెప్పుకోచ్చాడు.

# ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా : మీనాక్షి చౌదరి

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.











# అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులు

సినీ నటుడు అల్లు అర్జున్‌కి హైదరాబాద్ రాంగోపాల్ పేట్ పోలీసులు మరోసారి నోటీసులు పంపారు. సంధ్య థియేటర్ ఘటనలో గాయపడి.. సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను పరామర్శించేందుకు అల్లు అర్జున్ వెళుతున్నాడని సమాచారం అందుకున్న పోలీసులు బన్నీకి ఆదివారం నోటీసులు పంపిన సంగతి తెలిసిందే. ఈ నోటీసులలో అల్లు అర్జున్ ఆసుపత్రికి వస్తున్నాడని మాకు సమాచారం అందింది. దయచేసి మీరు ఇక్కడ రావోద్దని పోలీసులు సూచించారు. ఒకవేళ పరమర్శకు వస్తే తమ సూచనలు పాటించాలన్నారు. ఏదైనా జరిగితే అల్లు అర్జున్ బాధ్యత వహించాల్సి వస్తుందని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో తన పర్యటనను అల్లు అర్జున్ వాయిదా వేసుకున్నట్లు తెలిసింది. ఇదిలావుంటే అల్లు అర్జున్‌కి మరోసారి నోటీసులు పంపారు రాంగోపాల్ పేట్ పోలీసులు. శ్రీతేజ్‌ను పరామర్శించాలంటే ముందుగా తమకు సమాచారం ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. శ్రీతేజ్‌ని ఎప్పుడు చూడాలి అనుకున్న మాకు ముందుగానే సమచారం ఇవ్వాలని, ఆ తర్వాత మాత్రమే అక్కడికి వెళ్లాలని పోలీసులు సూచించారు.

Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part  Without Written